ప్రభాత
తెలుగు దినపత్రిక

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM

23-11-2024
శనివారం
మల్కాజిగిరి

సంపుటి : 02 | సంచిక : 78| పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి




## అదానీ కేసుతో ఎల్ఐసి కి రూ. 8500 కోట్ల నష్టం!

- జయభేరి, న్యూ ఢిల్లీ నవంబర్ 22:

గౌతమ్ అదానీతో పాటు మరో ఏడుగురిపై అమెరికా ఎఫ్ బిఐ ఆరోపణలు చేసింది. దాంతో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు పెద్ద ఎత్తున నష్టాలు నమోదు చేశాయి. ఈ నేపథ్యంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసి) గురువారం రూ. 8566 కోట్ల నష్టాలను మూటకట్టుకుంది. ఎల్ఐసికి ఏడు అదానీ గ్రూప్ కంపెనీల్లో వాటాలు ఉన్నాయి. ఈ వారం ప్రారంభంలో అదానీ స్టాక్స్ లో ఎల్ఐసికి రూ. 54861 కోట్ల విలువైన హోల్డింగ్స్ ఉన్నాయి. ఏసిసి, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ వంటి కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడి ఉంది. అదానీ గ్రూప్ కంపెనీలు గురువారం 8 శాతం నుంచి 24 శాతం మేరకు పతనమయ్యాయి.

## పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

...మిగతాది 2 లో



# హైదరాబాద్ గ్లోబల్ లీడర్

సామాన్యులకు, చిన్న సంస్థలకు కూడా ఆర్బిట్రేషన్ – మీడియేషన్ సేవలు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన కామన్వెల్త్ ఆర్బిట్రేషన్ – మీడియేషన్ సదస్సు 2024 లో పాల్గొని ప్రసంగించారు. మధ్యవర్తిత్వం నెరపడం ద్వారా సమస్యల పరిష్కారానికి ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ IAMC చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి అభినందించారు.

- ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ మూలస్తంభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్ :

చర్చలు, సంప్రదింపులు, మధ్యవర్తిత్వం వల్ల వివాదాలు వీలైనంత తొందరగా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. అందుకు కృషి చేస్తున్న IAMC సేవలు గ్లోబల్ ఇన్వెస్టర్స్, పెద్ద పారిశ్రామిక వేత్తలకే పరిమితం కాకుండా సామాన్యులకు కూడా అందుబాటులోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ మూలస్తంభమని, అయితే భారీ సంఖ్యలో పేరుకుపోతున్న పెండింగ్ కేసులు న్యాయవ్యవస్థకు సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమని చెప్పారు. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణమని అన్నారు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కొత్త ప్రణాళికలతో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని, సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ పరిశ్రమలకు హైదరాబాద్ పవర్ హబ్‌గా ప్రపంచ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రధాన ప్రసంగం చేశారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏహెచ్ఎండీ నవాజ్, కామన్వెల్త్ లాయర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ డాక్టర్ పీటర్ డి.మేనార్డ్ కేసీ తో పాటు న్యాయ రంగానికి చెందిన అనేకమంది ప్రముఖులు సదస్సుకు హాజరయ్యారు.



## వెల్తీ.. హెల్తీ.. హ్యాపీ నినాదం

జయభేరి, విజయవాడ, నవంబర్ 22:

రాష్ట్రంలో పెట్టుబడులపై దృష్టి సారించి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో 'స్వర్ణాంధ్ర 2047' డాక్యుమెంట్ పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఏపీలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నాం. భద్రత లేకుంటే

...మిగతాది 2 లో



## పవన్‌తో బొత్స ఆలింగనం

- సైలెంట్‌గా పక్కకు తప్పుకున్న పెద్దిరెడ్డి

జయభేరి, విజయవాడ, నవంబర్ 22 :

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో ఆసక్తికరమైన సన్నివేశం జరిగింది. అసెంబ్లీ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రిని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆలింగనం చేసుకున్నారు. బొత్సతో పాటు వచ్చిన పెద్దిరెడ్డి, ఇతర

...మిగతాది 2 లో




2 లో

## ఇదే మన బలం.. ఇదే మన స్థైర్యం

సంస్కృతి, సంప్రదాయాలను వివరించే లోక మంథన్ దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హైదరాబాద్ లోని శిల్పరామంలో ఇవాళ లోక్‌మంథన్ కార్యక్రమాన్ని ద్రౌపది ముర్ము ప్రారంభించారు.

అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. 2018 రాంచీలో జరిగిన లోకమంథన్ లో ప్రత్యక్షంగా పాల్గొన్నానని తెలిపారు.ఆ తర్వాత ఇవాళ మరోసారి లోకమంథన్ లో పాల్గొనే అవకాశం కలిగిందన్నారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని తేడా లేకుండా మనమంతా భారతవాసులం అనే విషయాన్ని మరవొద్దన్నారు.లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి

## ఆదానీతో ఒప్పందాలు రద్దు చేయాలి



జయభేరి, హైదరాబాద్, నవంబర్ 22:

తెలంగాణలో అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లోశుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అదానీ అంశంపై మాట్లాడారు. అంతర్జాతీయంగా మళ్లీ అదనీ వ్యవహారం బయట పడిందని.. అమెరికా నుంచి ఆఫ్రికా వరకూ ఇది వెలుగుచూసిందని అన్నారు. 'మా పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణకు అదానీ రాలేదు. కాంగ్రెస్ అధిష్టానానికి తెలియకుండానే రేవంత్ రెడ్డి ఆయనకు రెడ్ కార్పెట్ పరిచారా.?. రూ.12,400 కోట్లతో ఎంవోయూలు కుదుర్చుకున్నారు. విద్యుత్‌కు సంబంధించి ప్రాజెక్టులు అదానీకి అప్పగించేందుకు సీఎం యత్నించారు. స్కిల్ యూనివర్శిటీకి ఆయన రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. వ్యాపారవేత్తలు రూ.40 వేల కోట్ల విరాళాలు ఉచితంగా ఇవ్వరని

...మిగతాది 2 లో




## విద్యార్థులు మంచి లక్ష్యాల వైపు ముందడుగు వెయ్యాలి

- మల్కాజ్గిరి డీసీపీ పద్మజ రెడ్డి

జయభేరి, మేడ్చల్:

మేడిపల్లి పోలీసులు, జ్ఞాన జ్యోతి ఫార్మసి కాలేజ్, ప్రైవేట్ స్కూల్స్ అద్వర్యం లో సైబర్ నేరాలు, డ్రగ్స్, ఈవ్ టీజింగ్, పోలీస్ చట్టాలు తదితర అంశాల పై సుమారు 1000 మంది విద్యార్థులతో నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొన్నారు... విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక అంశాలు, నేరాలు ఎలా జరుగుతున్నాయి, సైబర్ నేరాల బారిన పడితే ఎం చెయ్యాలి, ఈవ్ టీసింగ్ తగ్గించడం షీటీమ్స్ పని తీరు, స్వీయ రక్షణ, మొరల్ ఎథిక్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జ్ఞాన జ్యోతి కాలేజ్ ఫార్మసి చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలు, రుగ్మతల పై అవగాహన కల్పించడానికి విద్యా సంస్థలు సైతం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ చక్రపాణి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గోవింద్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## అనర్హత నిర్ణయం స్పీకర్ కే..

- తెలంగాణ ఎంఎల్ఏల అనర్హత పిటిషన్ పై హైకోర్టు కీలక తీర్పు
- తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 22:

తెలంగాణ హైకోర్టు ఎంఎల్ఏల అనర్హత పిటిషన్ పై కీలక తీర్పు వెలువరించింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని, ఆ అర్హత స్పీకర్ కే ఉందని సూచించింది. 10వ షెడ్యూల్

...మిగతాది 2 లో



మొదటిపేజీ తరువాయి

## ఇదే మన బలం.. ఇదే మన స్థైర్యం

వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు.భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు.కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు.కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఢిల్లీకి ప్రయాణం అయ్యారు.

## వెల్తీ.. హెల్తీ.. హ్యాపీ నినాదం

ఎవరూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్ర ప్రదేశ్ నినాదంతో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ రూపొందించాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర 2047తో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు.' అని సీఎం పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అక్రమాలపై లోతులోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయని.. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరని చంద్రబాబు అన్నారు. 'గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసం చేశారు. అధికార యంత్రాంగం మొత్తం నిర్వర్యమైంది. ఇది చాలా దురదృష్టకర రాజకీయం. నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇలాంటి విచిత్ర పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 1995లో తొలిసారి నేను సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య కారణాలతో రూ.2 కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్ 2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎకానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతీసేలా వ్యవహరించారని చంద్రబాబు మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైందన్నారు. 'ఏపీ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం' అని తెలిపారు.

## పవన్‌తో బొత్స ఆలింగనం

ఎమ్మెల్సీలు ఆ దృశ్యాన్ని చూసి పక్కకు తప్పుకున్నారు. అటుగా వెళ్తే తాము కూడా అలా చేయాల్సి వస్తుందని మెల్లిగా జారుకున్నారు. ఈ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలను వైసీపీ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. సభా సమావేశాలకు హాజరుకావడం లేదు. ఎమ్మెల్సీలు మాత్రం సభకు హాజరవుతున్నారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీల సంఖ్య భారీగా ఉండటంతో వారంతా సభకు హాజరై బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వంతో ఢీ కొడుతున్నారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలను నడిపిస్తున్న ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ... రోజూ వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వస్తున్నారు. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపుతూ మంత్రులపై ఎదురు దాడి చేస్తున్నారు. అధికార ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలతో మండలి అసెంబ్లీగా మారిపోయింది. ఒకప్పుడు అసెంబ్లీలో అధికార ప్రతిపక్షాలు ఎదురెదురు పడితే వాతావరణం హాట్ హాట్‌గా ఉండేది. ఇప్పుడు మండలిలో అలాంటి పరిస్థితి ఉంది. అయితే ఈ వాతావరణంలో కూడా శుక్రవారం జరిగిన ఆసక్తికరమైన పరిణామం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన కోసం ఎదురు చూస్తున్న బొత్సను చూసి పవన్ కూడా కారు ఎక్కకుండానే ఎదురుగా వచ్చారు. ఇలా పవన్ కల్యాణ్, బొత్స సత్యనారాయణ ఒకరి నొకరు పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. బొత్స సత్యనారాయణతో అక్కడే ఉన్న పెద్దిరెడ్డి సహా వైసీపీ నేతలకు ఏం చేయాలో అర్థం కాలేదు. అలాగనే వీళ్లు కూడా వెళ్లి పవన్‌తో మాట్లాడే సాహసం చేయలేకపోయారు. అంతే బొత్స సత్యనారాయణ అలా వెళ్లడంతో వేరే దారి నుంచి తప్పించుకొని వెళ్లిపోయారు. దాదాపు 60 దశాబ్దాల తర్వాత తొలిసారిగా ప్రజా పద్దుల కమిటీకి ఎన్నికలు జరగాల్సి ఉండేది. సాధారణంగా ఈ పదవి ప్రతిపక్ష పార్టీకే ప్రాధాన్యత ఇస్తారు. అయితే ఈసారి ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి పదిశాతం ఓట్లు రాకపోవడంతో ఆ పదవి కూడా రాకూండా పోయింది. వీళ్లకు 18 మంది సభ్యులు ఉంటే ఈ పదవికి అర్హులు అయ్యేవారని అధికార పార్టీ చెబుతోంది. కానీ వైసీపీ నుంచి 11 మంది మాత్రమే విజయం సాధించడంతో ఆ పీఏసీ ఇచ్చే అవకాశం లేదని తేల్చి చెప్పింది. ఈ పదవి ప్రతిపక్షానికి ఇవ్వబోరని తెలిసినప్పటికీ తమ ఉనికి చాటుకోవడానికి వైసీపీ పీఏసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైంది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం నామినేషన్ కూడా వేశారు. కానీ చివరి నిమిషంలో ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు పార్టీ చెప్పడంతో వచ్చిన ఎమ్మెల్యేలు వెనుదిరిగారు.

## ఆదానీతో ఒప్పందాలు రద్దు చేయాలి

రాహుల్ గాంధీ అన్నారు. జాతీయ పార్టీ అంటేనే ఓ విధానం ఉండాలి. అదానీతో చేసుకున్న ఒప్పందాలను కెన్యా రద్దు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇంకా ఎందుకు ఆ నిర్ణయం తీసుకోవడం లేదు.?. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వంతో రద్దు చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయించాలి.' అని డిమాండ్ చేశారు.అదానీపై కేసు పెట్టాలని.. జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోదీ పట్టించుకోలేదని కేటీఆర్ మండిపడ్డారు. 'అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలోని ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు వెలువరించింది. గతంలో హిండెన్‌బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. అదానీ అంశం కారణంగా అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ట మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలామంది మధ్యతరగతి మదుపరులు నష్టపోయారు. అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించినా మేము ఆయన్ను రానివ్వలేదు. ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. రాహుల్ గాంధీ అవినీతిపరుడు అన్న వ్యక్తికే ఎర్రతివాచీలు కాంగ్రెస్ పరిచింది. అదానీకి డిస్కంలు అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేశారు. తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా.?' అని కేటీఆర్ నిలదీశారు.

## అనర్హత నిర్ణయం స్పీకర్ కే..

ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. అయితే పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన బీఆర్ఎస్ ఎంఎల్ఏలపై అనర్హత వేటు వేయాలనే వ్యాజ్యాలపై సింగిల్ జడ్జీ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి వి. నర్సింహాచార్యులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు శుక్రవారం విచారణ జరిపి తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి, భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

ప్రస్తుతం చిన్నపిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు మొబైల్ ఫోన్‌తోనే ఎక్కువ సేపు గడుపుతున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక ఈ పరిస్థితి మరీ తీవ్రమైంది. ఎప్పుడైనా సోషల్ మీడియా యాప్‌ల్లో అంతరాయం కలిగితే వినియోగదారులు ఎంతో గాబరా పడుతుంటారు. దీన్ని బట్టి సోషల్ మీడియా ప్రభావం మనుషులపై ఎంతగా ఉంటుందో చెప్పవచ్చు.



**సోషల్ మీడియా ప్రభావం 9 ఏళ్ల నుంచి 17 ఏళ్ల పిల్లలపై ఎలా ఉంటుందో తెలుసుకోడానికి ఆగస్టు 16 నుంచి అక్టోబర్ 31 వరకు 368 అర్బన్ జిల్లాల్లో 13,743 మంది తల్లిదండ్రులపై సర్వే చేయగా 70,000 స్పందనలు వచ్చాయి. 66 శాతం తల్లిదండ్రుల్లో 47% మంది తమ పిల్లలు ప్రతిరోజూ మూడు నాలుగు గంటలు, 10 శాతం తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరు గంటలకు మించి సోషల్ మీడియాలోనే లీనమైపోతున్నారని వెల్లడించారు. 58% తల్లిదండ్రులు తమ పిల్లల్లో దూకుడుతనం కనిపిస్తోందని, 49% తల్లిదండ్రులు తమ పిల్లలు అసహనంగా ఉంటున్నారని, మరో 49% మంది తమ పిల్లలు నీరసంగా ఉంటున్నారని తెలిపారు.**

ప్రస్తుతం చిన్నపిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు మొబైల్ ఫోన్‌తోనే ఎక్కువ సేపు గడుపుతున్నారు. అయితే ఈ వినియోగం పిల్లల జీవితంపై ఎక్కువ వ్యతిరేక ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. పిల్లలు మానసిక కుంగుబాటుతో పాటు అనేక సమస్యలకు గురవుతున్నారు.ముఖ్యంగా అమ్మాయిల విషయంలో అశ్లీల దృశ్యాలు, చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం పరిపాటి అవుతోంది. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించేలా చట్టాన్ని తీసుకురాడానికి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం స్వాగతించాల్సిందే. నవంబర్ 18న ఆస్ట్రేలియా పార్లమెంట్ సమావేశంలో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు.ప్రజా ప్రతినిధులు ఆమోదించిన 12 నెలల తరువాత ఈ చట్టం అమలులోకి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రుల సమ్మతి ఉన్న పిల్లలకు లేదా ఇప్పటికే అకౌంట్స్ ఉన్న పిల్లలకు కూడా ఇందులో మినహాయింపు ఉండబోదని స్పష్టం చేశారు.

ఈ చట్టం అమలైన తరువాత ఎక్స్, టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు 16 ఏళ్ల లోపు పిల్లలను తమ సైట్ల నుంచి ఎలా మినహాయించాలో ఆలోచించాలని సూచించారు. నిర్దేశించిన వయో పరిమితిని సోషల్ మీడియా సంస్థలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు. పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఈ జరిమానా వర్తించదు. చిన్నపిల్లలకు యాక్సెస్ నిరోధించే బాధ్యత సోషల్ మీడియా సంస్థలదే. ఆ బాధ్యత తల్లిదండ్రులు లేదా యువతపై ఉండదు. దీనిపై ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, హెడ్ ఆఫ్ సేఫ్టీ యాంటిగోన్‌డేవిస్ ప్రభుత్వం నిర్ణయించే వయో పరిమితులను తమ సంస్థ గౌరవిస్తుందని చెప్పారు. అయితే ఈ నిబంధనలను ఎలా అమలు చేయాలన్న దానిపై లోతైన చర్చ అవసరమన్నారు. యాప్ స్టోర్‌లలో, ఆపరేటింగ్ సిస్టమ్‌లలో సమర్థవంతమైన టూల్స్‌తో తల్లిదండ్రులు వారి పిల్లలు ఏ యాప్ వాడాలో నియంత్రించవచ్చని చెప్పారు.ఇది చాలా సులభమైన, సమర్థవంతమైన పరిష్కారం అని అభిప్రాయపడ్డారు. గత ఏడాది 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాలని ఫ్రాన్స్ ప్రతిపాదించింది. కానీ వినియోగదారులు, తల్లిదండ్రుల సమ్మతితో నిషేధాన్ని దాటవేయగలిగారు. అమెరికాలో 13 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాను యాక్సెస్ చేయాలంటే తల్లిదండ్రుల సమ్మతి తప్పనిసరిగా ఉండాల్సిందే. 13 ఏళ్లకన్నా తక్కువ వయసు పిల్లలకు సోషల్ మీడియా నిషేధించాలని చాలా సోషల్ మీడియా సంస్థలు విధానాలను ఏర్పర్చుకున్నాయి. బ్రిటన్ మీడియా రెగ్యులేటర్ 'ఆఫ్‌కామ్' 2022లో నిర్వహించిన అధ్యయనంలో బ్రిటన్‌లోని 80% మంది పిల్లలు 12 ఏళ్ల వయసులోనే సోషల్ మీడియా అకౌంట్లు కలిగి ఉన్నారని బయటపడడం విశేషం.

అమెరికా సర్జన్ జనరల్స్ ఆఫీస్‌కు చెందిన 2023 అడ్వైజరీ అధ్యయనంలో సోషల్ మీడియా నుంచి పిల్లలను నెల రోజుల కన్నా ఎక్కువ కాలం దూరంగా ఉంచితే వారికి మానసిక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని స్పష్టమైంది.మన దేశంలో లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సోషల్ మీడియాకు ఏ విధంగా నిమగ్నం అయిపోతున్నారో అధ్యయనం నిర్వహించింది. సోషల్ మీడియా ప్రభావం 9 ఏళ్ల నుంచి 17 ఏళ్ల పిల్లలపై ఎలా ఉంటుందో తెలుసుకోడానికి ఆగస్టు 16 నుంచి అక్టోబర్ 31 వరకు 368 అర్బన్ జిల్లాల్లో 13,743 మంది తల్లిదండ్రులపై సర్వే చేయగా 70,000 స్పందనలు వచ్చాయి. 66 శాతం తల్లిదండ్రుల్లో 47% మంది తమ పిల్లలు ప్రతిరోజూ మూడు నాలుగు గంటలు, 10 శాతం తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరు గంటలకు మించి సోషల్ మీడియాలోనే లీనమైపోతున్నారని వెల్లడించారు.58% తల్లిదండ్రులు తమ పిల్లల్లో దూకుడుతనం కనిపిస్తోందని, 49% తల్లిదండ్రులు తమ పిల్లలు అసహనంగా ఉంటున్నారని, మరో 49% మంది తమ పిల్లలు నీరసంగా ఉంటున్నారని తెలిపారు. 42 శాతం మంది తమ పిల్లలు కుంగుబాటుకు గురవుతున్నారని, 30% మంది తమ పిల్లలు అన్ని విషయాల్లో అత్యుత్సాహం చూపిస్తుంటారని చెప్పారు. ఏదేమైనా పిల్లల మానసిక ప్రవర్తనపై, ఆరోగ్యంపై సోషల్ మీడియా అనేక విధాలుగా వ్యతిరేక ప్రభావం చూపిస్తున్నట్టు స్పష్టమవుతోంది. అయితే ఆస్ట్రేలియాలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం అమలు ఎలా సాధ్యమవుతుందో ముున్ముందు గమనించాల్సిందే.

# భారీగా పెట్టుబడులు




జయభేరి, హైదరాబాద్ :

కాలుష్య రహిత యూనిట్ల ఏర్పాటుకు ప్రముఖ ఫార్మా దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కార్యకలాపాల విస్తరణతో పాటు గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. సచివాలయంలో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సంప్రదింపులు అనంతరం ఎంవోయూలపై సంతకాలు చేశారు.

ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీలతో ఎంవోయూలు జరిగాయి. ఈ ఆరు కంపెనీలు దాదాపు రూ.5,260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ కంపెనీల విస్తరణ కార్యకలాపాల వల్ల ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాలు కేటాయించనుంది. ఎంవోయూల ప్రకారం... ఎంఎస్ఎన్ ల్యాబ్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. లారస్ ల్యాబ్స్, ఆరోబిందో గ్లోబల్ లు ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి.

గ్లాండ్ ఫార్మా, ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్‌స్టన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపిస్తాయి. డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, ఇంజెక్టబుల్స్, బయో సిమిలర్స్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో, ఫినిషడ్ డోస్, ఇంజెక్టబుల్స్ తయారీ పరిశ్రమ నెలకొల్పుతుంది. మరో నాలుగు నెలల్లో ఈ ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ అవగాహన ఒప్పందాల సందర్భంగా TGIIC ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమలు (పెట్టుబడులు) ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కంపెనీల తరఫున డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడీ వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండీ బి.వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# 'ఆమె' నగ్నంగా వీడియో కాల్

## ఇంజినీరింగ్ విద్యార్థి బేజారు

జయభేరి, పోచారం (ఘట్‌కేసర్):

ఆదిలాబాద్ సంజయ్‌నగర్‌కు చెందిన ఓ విద్యార్థి(22) ఘట్‌కేసర్‌లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతూ చౌదరిగూడ మల్లమ్మకాలనీలో అద్దెకు ఉంటున్నాడు. గురువారం రాత్రి అతని చరవాణి వాట్సాప్‌కు దీక్షికా అగర్వాల్ పేరిట వీడియో కాల్ వచ్చింది. ఎలా ఉన్నారు.. ?బాగున్నావా..ఎలా చదువుతున్నావు.. పరీక్షలు ఎప్పుడు..అంటూ మాట్లాడింది.

ఆమె అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాడు. ఆమె హఠాత్తుగా నగ్నంగా మారింది. ఆ వీడియోను రికార్డు చేసింది. కొన్ని నిమిషాల తర్వాత విద్యార్థికి నగ్నంగా ఉన్న వీడియోను పంపి డబ్బులు డిమాండ్ చేసింది. ఇవ్వకపోతే కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పంపిస్తానని బెదిరించింది. మూడు విడతలుగా రూ.20వేలు ఆన్‌లైన్‌లో పంపించాడు. మరిన్ని డబ్బులు పంపించాలని బెదిరించడంతో భయపడిపోయిన విద్యార్థి పోచారంఐటీకారిడార్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాలనీ గుర్తుల సైన్ బోర్డు ప్రారంభోత్సవం

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, కాప్రా :




మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలనీ గుర్తుల సైన్ బోర్డు ప్రారంభోత్సవం చేసి, స్థానిక సమస్యపై కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలోని ప్రధాన సర్కిల లో ఈ యొక్క బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన కాలనీ కమ్యూనిటీ హాల్, పాఠశాలలు, గృహాలు, అపార్ట్మెంట్లు, దేవాలయాలు తదితర చిరు నామాలు సులువుగా గుర్తించే విధంగా ఉపయోగ పడతాయని మిగతా కాలనీలలో కూడా ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సులభతరమైన పద్ధతులు అవ లంబిస్తే చిరునామాలు గుర్తించవచ్చని, అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రారంభోత్సవానంతరం కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై కాలనీలో పర్యటించి వివిధ సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలను శాలువాలతో గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, శ్రీనివాస్, జైసింగ్ ఠాకూర్, కృష్ణమోహన్, మురళికృష్ణ, కృష్ణమూర్తి, సీహెచ్ రాజు, బీడీ దాస్, డీఎల్ ప్రసాద్, శేఖర్, కర్ణాకర్, రఫీక్, రమణ గుప్తా, శివ కుమార్ గుప్తా, రంగ సాయి, నారాయణ, రవి ప్రభు, నాయకులు జంపాల్ రెడ్డి, జైపాల్ నాయుడు, బాలరాజు, రామకృష్ణ, వసంతరావు, నరసింహ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మాలల పాదయాత్ర

■ సింహగర్జన కు సంబంధించి కరపత్రం విడుదల

✍ జయభేరి, నవంబర్ 22:

మాలల హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని మేడ్చల్ జిల్లా మాల మహానాడు కన్వీనర్ గుజ్జక పరుశరాం పిలుపునిచ్చారు. డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే జాతీయ మాలల సింహగర్జన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. అయితే ఈ సింహగర్జన ను విజయవంతం చేయాలని కోరుతూ ఈ నెల 27 న ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు . మాలలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికి వారి తలరాతలు మాత్రం మారడం లేదన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఈ సింహగర్జన నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మర్ల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి నీరుడి బాలేశ్, మండల యువజన నాయకులు బుర్క వెంకటేష్, మండల నాయకులు వజ్జల మురళీ, మోహన్ కృష్ణ, లింగం, సుధాకర్, నరేష్, మూడుచింతల పల్లి మండల నాయకులు వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమలకు నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని సిఐటియు డిమాండ్

✍ జయభేరి, పరవాడ :


పరవాడ ఫార్మాసిటీలో పరిశ్రమలు 98,అచ్యుతపురం సెజ్లో సుమారు 200 పరిశ్రమలకు గత ఐదు రోజులుగా నీటి సరఫరా లేక ప్రవేట్ ట్యాంకర్లపై ఆధారపడి పరిశ్రమలను నడుపుతున్నారని వెంటనే ఏపీఐఐసీ అధికారులు నీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలని సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పరవాడ ఫార్మసిటీలో ఆయన పర్యటించారు. పరిశ్రమలు నీటి కష్టాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు.ఏపీఐఐసీ మరమ్మత్తులు గురైన మోటార్ రిపేరింగ్ చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏపీఐఐసీ అధికారులు నిర్లక్ష్యం రాంకీ యాజమాన్యం బాధ్యతారైథింగా వ్యవహరించడం వలన పరిశ్రమలకు నీటి కష్టాలు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వీజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పరిశ్రమలకు ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి కనీసం మౌలిక సదుపాయాలు నీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం అన్యాయం అన్నారు. ఉన్న పరిశ్రమలు కి నీరు కూడా అందించలేని పరిస్థితి ఏర్పడడం దుర్మార్గమన్నారు. పరిశ్రమలో ఒకవైపు నీరు లేక మూతపడుతున్నాయని కార్మికులు తగ్గిస్తున్నారని ఉత్పత్తిని తగ్గించుకుంటున్నాయని కొట్లాది రూపాయలు నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని మూడు మోటార్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని నీటి సరఫరాని వెంటనే ఇవ్వాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగని శెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

■ అక్రమ నిర్మాణాల వద్ద అందినకాడికి దండుకుంటున్న అధికారులు

✍ జయభేరి, ఎల్బీనగర్, నవంబర్22:





ఎల్బీనగర్ సర్కిల్లోని జహంగీర్ నగర్ కాలనీలో యదేచ్ఛగా కొనసాగుతున్న అనుమతి లేని సెల్లార్, అక్రమ నిర్మాణం. సదరు నిర్మాణదారుడు జి ప్లస్ టు అనుమతి తీసుకుని నాలుగు ఐదు అంతస్తులు అక్రమంగా యదేచ్ఛగా నిర్మిస్తుంటే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అధికారులే మాకు ఏమీ తెలియదు అన్నట్టుగా అందిన కాడికి దండుకుంటూ ఆ అక్రమ నిర్మాణదారునికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానిక ప్రజలు. ఒక మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించుకుంటుంటే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా హడావిడిగా వచ్చి జెసిపిలతో నేలమట్టం చేసే అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనబడవా అని, బడా బాబుల నిర్మాణాల జోలికి వెళ్ళరా అని, ఏమున్నా అధికారుల ప్రతాపం మొత్తం మామూలు పేదవాడి మీదనే చూపిస్తారా అని, ఆగ్రహిస్తున్న స్థానిక ప్రజలు. అలాగే సరూర్నగర్ లోని కోదండరాం నగర్ లో అక్రమ నిర్మాణానికి అధికారులు సహకరిస్తున్నారు అంటూ విమర్శిస్తున్న స్థానికులు. అక్రమ నిర్మాణదారుల వద్ద కిందిస్థాయి సిబ్బంది మొదలుకొని కమిషనర్ వరకు భారీగా దండుకొని వారికి బయట కలరు వేసుకొని లోపల పని చేసుకోండి అంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారంటూ గుసగుసలాడుతున్న ప్రజలు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా మునిసిపల్ ఆదాయానికి భారీగా గండిపడకుండా కాపాడి అక్రమ నిర్మాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు.

## ఆర్డీవో కార్యాలయంలో నూతన ఓటు నమోదుపై సమావేశం

■ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీవో సూచన



✍ జయభేరి, నవంబర్ 22:

18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీవో సైదులు సూచించారు. మేడ్చల్ జిల్లా కీసర ఆర్డీవో కార్యాలయంలో నూతన ఓటు నమోదు, ఓటర్లు మార్పులు, చేర్పులపై అఖిలపక్ష నేతలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సైదులు మాట్లాడుతూ కొత్తగా ఎవరైనా ఓటు నమోదు చేసుకోవాలనుకుంటే ఈ నెల 28 వ తేదీ లోపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటరు కార్డులో మార్పులు, చేర్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఇక ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చేందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన అఖిల పక్ష నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో తుంకుంట మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు భీముని జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీలో పంచాయితీ కార్యదర్శి చేతివాటం

■ పోచారంలో కార్యదర్శి, కమిషనర్ సహకారంతో జోరుగా అక్రమ నిర్మాణాలు

■ కార్యదర్శి శశికుమార్ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలు

■ నిబంధనలకు విరుద్ధంగా కమిషనర్, కార్యదర్శి శశికుమార్ వ్యవహారం

✍ జయభేరి, ఘట్కేసర్, నవంబర్22 :



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలంలోని పోచారం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత కూడా పంచాయతీ కార్యదర్శి శశికుమార్ పెత్తనం చెలాయిస్తూన్నాడంటూ ఆరోపిస్తున్న స్థానికులు. వివరాల్లోకి వెళితే పోచారం మున్సిపాలిటీ చౌదర్ గూడ నుండి వెంకటాపురం వెళ్లే దారిలో ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణానికి కొమ్ముకాస్తూ, అక్రమ నిర్మాణదారుని వద్ద భారీగానే దండుకున్నాడనే తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న ఒకప్పటి పంచాయతీ కార్యదర్శి.

అసలు పోచారంలో అనుమతుల కంటే అనుమతులు లేని నిర్మాణాలే చాలా ఎక్కువగా ఉన్నాయని, అక్రమ భారీ షెడ్డులకు, బహుళ అంతస్తులకు ఆద్యం పోస్తూ కార్యదర్శితో పాటు కమిషనర్ కూడా అందినకాడికి దండుకుంటున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా ఇవేమీ పట్టనట్టుగా కమిషనర్ వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా కమిషనర్ కార్యదర్శి మాట వినకుండా తన తీరు మార్చుకొని అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండిపడకుండా చూడాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కి కమిషనర్, కార్యదర్శి తీరుపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్న స్థానిక ప్రజలు.

## దాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

■ సిఐ క్రాంతి కుమార్



✍ జయభేరి, పరకాల, నవంబర్ 22:

పరకాల మండలం నాగారం గ్రామంలో గురువారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిఐ క్రాంతి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి ఎఇఒ కాటమ్ రాజు, పైడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనిగంటి నరేష్, రైతులు చిట్టిరెడ్డి నారాయణ రెడ్డి, పింగళి పాల్ రెడ్డి, గౌరు రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాచవేన రాజు, ఉమ్మల్ల బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు. తనిఖీలో భాగంగా సిఐ అడిగిన ప్రశ్నకు సెంటర్ ఇంచార్జీ అమ్మ రాజు, అల్లె కుమార్ సమాధానం ఇస్తూ ఇప్పటివరకు ఈ సెంటర్ నుంచి ఒక లారీ లోడ్ వడ్లు ఎగుమతి చేశామని తేమశాతం మంచిగా వచ్చిన రైతులకు తట్టు బారుదాను ఇచ్చామని తెలిపారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినిలు జిల్లా స్థాయి ఎంపిక

■ విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే "చెకుముకి"



✍ జయభేరి, దేవరకొండ :

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలంటే చెకుముకి ప్రతిభా పరీక్షలు ఎంతో తోడ్పడతాయని దేవరకొండ పట్టణంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆశీర్వాదం తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షలు (పోటీలు) నిర్వహించారు. ఇందులో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్కు చెందిన విద్యార్థినీలు మండల స్థాయిలో మొదటి స్థానాన్ని చేరుకొని, జిల్లా స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికైన కే సహస్ర, జే శివ, ఎండి ముజాహిద్ లను పాఠశాల సిబ్బంది అభినందించారు. మీ సందర్భంగా ప్రిన్సిపల్ ఆశీర్వాదం మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి "చెకుముకి" పోటీలు దోహదపడతాయి అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలిపారు. చెకుముకి పోటీ పరీక్షల్లో విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. విజ్ఞానం పై ఆసక్తి పెంచుకొని మూఢనమ్మకాలను పారద్రోలాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవంపై కళాయాత్ర

■ ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రజలకు వివరిస్తున్న కళాకారులు

■ తూంకుంట మున్సిపల్ పరిధిలో కొనసాగిన కళాయాత్ర

✍ జయభేరి, నవంబర్ 22:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 లో సందర్భంగా ప్రజా పాలన కళాయాత్ర నిర్వహిస్తున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆటపాటల రూపంలో ప్రజలకు వివరిస్తున్నారు. కాగా ఈ కళాయాత్ర బాచుపల్లి మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట్, ప్రగతినగర్ మీదుగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని తూంకుంట మందాయిపల్లి, దేవరయాంజాల్ మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆటపాటల రూపంలో ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ హన్మంతు విగ్రహా ఆవిష్కరణ

■ ఎమ్మెల్యే బాలు నాయక్



✍ జయభేరి, కొండ మల్లేపల్లి :

మండల పరిధిలోని గాజీనగర్ వడ్త్య తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ నేనావత్ హన్మంతు నాయక్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, విగ్రహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించి,వారి సేవలను కొనియడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేనావత్ హన్మంతు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే అన్నారు. నేనావత్ హన్మంతు ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, PACS చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి చక్ర అవార్డులు పొందిన దేవరకొండ డిపో సిబ్బంది

- దేవరకొండ డిపో నుండి ఏడుగురు ప్రగతి చక్ర పురస్కారానికి ఎంపిక

**జయభేరి, దేవరకొండ :**

నల్గొండ రీజినల్ పరిధిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే త్రైమాసిక ప్రగతి చక్ర అవార్డులను రీజనల్ మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ డిపో నుండి అత్యధికంగా ఏడుగురు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదర్శ ఉద్యోగులను అభినందించి ప్రశంస పత్రంతో పాటు ప్రగతి చక్ర అవార్డు అందజేశారు. రీజినల్ స్థాయిలో దేవరకొండ ఉత్తమ బస్ స్టేషన్ అవార్డు దక్కడం హర్షణీయం. అనంతరం వారు మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఉద్యోగులకు సూచించారు. సాధ్యమైనంత మేరకు ఆర్టీసీ సేవలను ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతూనే అన్ని ప్రాంతాలకు సమయానుకూలంగా బస్సులు నడిపించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో నల్గొండ రీజినల్ నెంబర్ వన్ గుర్తింపు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ ఆర్టీసికి ఆదాయం సమకూర్చడంలో ఎలాంటి రిమార్క్ లేకుండా ఉత్తమ పనితీరును కనబర్చిన అవార్డు గ్రహీతలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



**జయభేరి, మర్కుక్, నవంబర్ 22 :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన బోదునపు నర్సింలుకు 18000 రూపాయల చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ వారితో పాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,జుట్టు సుధాకర్,మ్యాకల శ్రీనివాస్,బోయిని లక్ష్మణ్,పిట్ల రాము,కృష్ణ, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి,ఆయిల్పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి, ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కీటక శాస్త్ర నిపుణులు డా.రవి మాట్లాడుతూ.. అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల గురించి యజమాన్యం చేపట్టే సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు, రైతుల సందేహాలకు సలహాలు సూచనలు చేశారు.డిఏవో రాధిక మాట్లాడుతూ.. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి, సబ్సిడీపైన ఆయిల్ పామ్ పంటసాగు గురించి రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పంటలతో రైతులు అధిక లాభాలు పొందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా.విజయ్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, డా. పల్లవి, అగ్రానమీ శాస్త్రవేత్త, ఏడిఏ బాబునాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి, కెవికె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం, రైతులు పాల్గొన్నారు .

## నాచగిరి సన్నిధిలో కార్తీక దీపోత్సవం

- పద్మదల ఆకారంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు



**జయభేరి, వర్గల్, నవంబర్ 22 :**

వర్గల్ మండలం నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో కార్తీకమాసమును పురస్కరించుకొని పద్మదల ఆకారంలో దీపాలను భక్తులు వెలిగించారు. అనంతరం స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోగా పలువురు భక్తులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను చేయించుకు న్నారు. శుక్రవారం కార్తీకదీపోత్సవంలో భాగంగా 21 వ రోజు మహిళాభక్తులు స్వామివారి నామస్మరణతో దీపాలను పద్మదల ఆకారంలో వెలిగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ.. ఇద్దరి అరెస్టు

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధి ఫకిటెక్యా తండాలోని ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గర్భగుడిలో ఉన్న అమ్మవారి విగ్రహంతో పాటు 5గ్రాముల బంగారు పుస్తెలు, 5తులాల వెండి కళ్లను ఇద్దరు దొంగలు దొంగిలించారు. చోరీ జరిగిందని పూజారి పోచారం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సీసీటీవీ కెమెరాల సహాయంతో కీసర ఆర్ జీకే కాలానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు గుర్తించారు. కీసర ఆర్ జీకే కాలనీలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కి తరలించారు.

# వేలాది రైతుల కోసమే కొండపోచమ్మసాగర్

- గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**



రైతాంగం కోసమే కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టారని, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ ఆయన మీడియాతో మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ కేసీఆర్ ఫాంహౌస్ కోసమే చేసుకున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే బేషరతుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలన్నారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అవినీతి కుంభకోణాలు చేస్తున్నది కాంగ్రెస్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రులు అని ఆరోపించారు. వారికి ప్రాజెక్టుల పై అవగాహన లేదని, కొండపోచమ్మ సాగర్, కృష్ణ పరివాహక ప్రాంతం మధ్యన ఉన్నదన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి నిజాంసాగర్ వరకు గ్రావిటీ కింద నీళ్ళు పంపవచ్చని, ఆలేరు, భువనగిరి, కామారెడ్డి,రామాయంపేట, సంగారెడ్డి వరకు నీళ్ళు వెళ్తున్నాయన్నారు. కొండపోచమ్మ నుంచి తెలంగాణలో అన్ని ప్రాంతాలకు నీరు పంపవచ్చని నిర్మాణం చేశారన్నారు. కేసీఆర్ ఫాం హౌస్ కోసమే నిర్మాణం చేశారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. హరీష్ రావ్ పై భూములు కబ్జా చేశారని అంటున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మీ విధానాల వల్ల దివాలా తీస్తా టే పాలన మీద దృష్టి పెట్టకుండా రోజుకో డైవర్షన్ రాజకీయాలతో పబ్బం గడుపుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న మిమ్మల్ని మీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు అతి త్వరలో బొంద పెడతారని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మిట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, అల్వాల బాలేష్, శ్యామల మల్లేశం, సీనియర్ నాయకుడు నర్సింగరావు, ఆర్కే శీను, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మామిడి శ్రీధర్, కటిక శీను, మాజీ కోఆప్షన్ ఖాసీం, గంగిశెట్టి రవీందర్, నాయకులు ఉమర్, అహ్మద్, తదితరులున్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

- జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**



రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న ఆరు గ్యారటీలు అమలు చేయలేదన్నారు. మోడీ ప్రభుత్వంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్తే తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి మాత్రం సంక్షేమంలో వెనుకంజలో తీసుకెళ్తున్నారని ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డి తన స్థాయిని మర్చిపోయి ఏవో మాట్లాడుతున్నాడని తెలిపారు. ఈ అసంపూర్తి పాలనపై డిసెంబరు 1 నుండి 5 వరకు పెద్ద ఎత్తున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్, ఐటీ సెల్ వెంకటరమణ, అడ్వకేట్ నలగామ శ్రీనివాస్, ఎల్లు రామ్ రెడ్డి, కుడిక్యల రాములు, మనోహర్ యాదవ్, సురేష్, ఆయా మండలాల అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్వాసితుల త్యాగాలు కొందరికి భోగాలయ్యాయి..!

- భూ నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడే నాధుడే కరువయ్యాడు..!
- ముంపు గ్రామాల ప్రజల సమస్యల వర్ణాంతితం..
- ఉపాధి కరువై ముంపు బాధితులు అడ్డ కూలీలుగా మారారు..

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**



మల్లన్న సాగర్ ముంపు బాధితుల సమస్యలు వర్ణణాతీతం, వీరి సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే వారే కరువయ్యారు, ఇక గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ వీరిని పట్టించుకోవడం లేదని కొత్తగూడెం శాసన సభ్యుడు,సిపిఐ నేత కూనంనేని సాంబశివరావు అన్నారు. నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో నేను ప్రస్తావిస్తానని కూనమనేని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని మల్లన్నసాగర్ పునరావాస కాలనీలో సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు హాజరయ్యారై, నిర్వాసితుల ప్యాకేజీలు,సమస్యలను గూర్చి నిర్వాసితులను అడిగి తెలుసుకుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ వారికి ఇచ్చిన స్థలాలలోనే శవాలను కాల్చుకునే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు.డబుల్ బెడ్ రూం అంటే ఎంతో బాగుంటది అనుకున్నా కానీ వంటింట్లో ఇద్దరు నిల్చునే పరిస్థితి లేదన్నారు.నివాస యోగ్యంగా లేని ఇండ్లను బీఆరెస్ ప్రభుత్వంలో నిర్మించి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఉపాధి కరువై ముంపు బాధితులు అడ్డమీది కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన.కెసిఆర్ ప్రభుత్వం లేకపోయినా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర సమస్యలపై, వీరి సమస్యలపై ప్రశ్నించాలని కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రులు వీరి పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలన్నారు.ఊరిపై ఉన్న మమకారంతో ఇక్కడ కూడా అదే పేర్లతో గ్రామాలను ఏర్పాటు చేసుకున్నారని కూనమనేని తెలిపారు.



# ప్రజ్ఞాపూర్ లో ప్రేమ ఇతిహాస కథా చిత్రం ప్రారంభం

- చదువు క్రీడలు ఉపాధి తో పాటు సినిమా రంగంలో కూడా రాణించాలి
- సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడు, కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష గుప్త

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**



చదువు క్రీడలు ఉపాధి తో పాటు సినిమా రంగంలో కూడా నేటి యువత తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ చిన్న చిన్న చిత్రాలను నిర్మిస్తున్నారని వీటి ద్వారా తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడు, కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష గుప్త అన్నారు.సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో సిద్దు ప్రొడక్షన్ ఆధ్వర్యంలో ప్రేమ ఇతిహాస కథా చిత్రాన్ని నిర్మాత సిద్దుతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంతోష్ గుప్తా మాట్లాడుతూ.. ప్రజ్ఞాపూర్ లోని శ్రీ ఉమాపార్థీశ్వర స్వామి దేవాలయంలో కథాచిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు నాగరాజు నటీనటులు నజీమ్, నవ్య అగర్వాల్, జగదీష్, నర్సింలు ఇతర తారాగణం పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మహాసభలను విజయవంతం చేయండి

- సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి పిలుపు

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**

గజ్వేల్ పట్టణంలో డిసెంబర్ 1 2 తేదీలలో జరుగే సిపిఎం పార్టీ మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. గజ్వేల్ లోని ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ హమాలి కార్మికుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల, పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కార్మిక వర్గాల సంక్షేమం కోసం పోరాడుతూ అండగా ఉంటున్న సిపిఎం పార్టీని ఆదరించాలని అన్నారు. ఈ మహాసభలలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే విధంగా, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి భవిష్యత్ పోరాటాలకు నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. మహాసభలలో కార్మికులు, ప్రజలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వెంకటాచారి, హమాలి సంఘం నాయకులు తలారి చంద్రం, బింగి లక్ష్మణ్, సందనమేని మహేష్, సందనమేని కరుణాకర్, ఆవుల కనకయ్య, తలారి క్రిష్ణస్వామి,నాయిని యాదగిరి, సందనమేని బిక్షపతి, ఒగ్గు చంద్రం, గుమ్మల స్వామి, నాయిని శ్రీను, నాయని భాస్కర్, తలారి అంజయ్య, సందనమేని అనిల్, నాగులపల్లి నారాయణ, గుండల భూమయ్య కార్మికులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ దేవస్థాన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- పనిచేసే కార్యకర్తలను గుర్తించే పార్టీ కాంగ్రెస్ పార్టీ
- టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



**జయభేరి, కొండపాక, నవంబర్ 22 :**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు కొండపోచమ్మ దేవస్థానం పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, అడ్వకేట్ గోపాల్ రావు, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, తీగుల్ మాజీ సర్పంచ్ భాను, ప్రకాష్‌రావు మైనార్టీ నాయకులు ఇక్బాల్, సంపత్ సేటు, జానీ, యువజన నాయకులు అనిల్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, సేవల అధ్యక్షులు క్యాసారం బాబా, మామిడి కృష్ణ, జింతం శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జాతీస్థాయి క్రికెట్ ఎంపికైక్రీడాకరునికి సన్మానం

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 22 :**

గజ్వేల్ పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు ప్రశాంత్ జాతీస్థాయి క్రికెట్ ఎంపికై ఇండియా బీ టీంలో ఆడుతున్న సందర్భంగా శుక్రవారం అతన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈసందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడాకారుడు ప్రశాంత్కి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. క్రికెట్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి గజ్వేల్కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జక్కియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండేమధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్ ఉప్పలమెట్టయ్య, నేతలు తల కొక్కుల దుర్గాప్రసాద్, గంగిశెట్టి రవీందర్, మల్లేశం, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కల్యాణ్ కర్ నర్సిం గరావు, ఖాసిం, గులాం అహ్మద్ అజీజ్, ఉమర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# డిస్నీ హాట్ స్టార్ స్పెషల్స్..

సరికొత్త కంటెంట్ ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్ కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ "హరికథ" అనే మరో సరికొత్త వెబ్ సిరీస్ ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్ గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ "హరికథ" సిరీస్ కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 13 నుంచి "హరికథ" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు "హరికథ" సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ధర్మం నశించి, అధర్మం పెరిగినప్పుడు తాను మళ్లీ పుడతానని, ధర్మాన్ని స్థాపిస్తానని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు..పరశురాముడు, నరసింహుడు, వామనమూర్తి..ఇలా శ్రీవిష్ణు అవతారాల రూపంలో ఊరిలో నేరస్తులను శిక్షిస్తుంటాడో అపరిచిత వ్యక్తి. ఆ వ్యక్తి ఎవరు ?, ఈ హత్యలు ఎందుకు చేస్తున్నాడు? అనే కోణంలో పోలీసుల ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. ఈ విచారణలో పోలీస్ ఆఫీసర్ కు ఎదురైన ఘటనలు ఏంటి? అనేది ఆసక్తికరంగా ట్రైలర్ లో చూపించారు. నాటకాల్లో దేవుడి పాత్రలు పోషించే నటుడిగా రాజేంద్రప్రసాద్ కనిపించగా..పోలీస్ ఆఫీసర్ గా శ్రీరామ్ నటించారు. మైథాలజీ టచ్ తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ గా సాగిన "హరికథ" ట్రైలర్ ఆకట్టుకుంటోంది.



# టాలీవుడ్ సినిమాలో స్టార్ క్రికెటర్ భార్య..?

భారత స్టార్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ భార్య ధనశ్రీ వర్మ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడగా.. అదికాస్తా ప్రేమగా మారింది. డిసెంబర్ 2020లో ఈ ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. అయితే చాహల్ క్రికెట్‌లో రాణిస్తుండగా.. ధనశ్రీ సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పనిచేస్తుంది. అయితే ఈ భామకి టాలీవుడ్ నుంచి సినిమా ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. ఈ భామ తెలుగులో ఒక సినిమాకు ఒకే చేసినట్లు సమాచారం. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి అన్ని వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





# మెస్మరైజింగ్ మెలోడీ అదే నేను అసలు లేను..

అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం హైఆక్టేన్ యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ గా వుండబోతోంది. బచ్చల మల్లిని డిసెంబర్ 20న విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇటీవల ప్రకటించారు. ఈ రోజు అన్ స్టాపబుల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్‌ఎస్ థమన్ మూవీ సెకండ్ సింగిల్ అదే నేను అసలు లేను సాంగ్ ని లాంచ్ చేశారు. అద్భుతమైన ట్రాక్స్ ని అందించే స్టార్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్, బచ్చల మల్లిలో అల్లరి నరేష్, అమృత అయ్యర్ మధ్య బాండింగ్ ని అందంగా ప్రజెంట్ చేసే మెలోడీని కంపోజ్ చేశారు. అల్లరి నరేష్, ఒకప్పుడు రగ్గడ్ గా ఉండే వ్యక్తి, అమృత అయ్యర్ తో సోల్ ఫుల్ జర్నీ తో తన క్యారెక్టర్ లో వచ్చే మార్పును సాంగ్ చాలా బ్యూటీఫుల్ గా ప్రజెంట్ చేస్తోంది. కృష్ణకాంత్ లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషనల్ జర్నీని పొయిటిక్ గా ప్రజెంట్ చేశాయి. SP చరణ్ వోకల్స్ ట్రాక్‌కి యూనిక్ చార్మ్ ని తీసుకొస్తే, రమ్య బెహరా ప్లజెంట్ వాయిస్ మెలోడీని బ్యూటీఫుల్ గా కంప్లీట్ చేసింది. అల్లరి నరేష్, అమృత అయ్యర్ మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా వుంది. విజువల్స్ కంపోజిషన్ ని మరింతగా ఎలివేట్ చేశాయి.బచ్చల మల్లిలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష కీలక పాత్రలు పోషిస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎమ్ నాథన్ డీవోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, మాటలు సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, అడిషినల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు. తారాగణం: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు.

# వారి ప్రేమకు వారధి నేనే..

సినీ తారలు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల డిసెంబర్ 4న పెళ్లిపీటలెక్కబోతున్న విషయం తెలిసిందే. అన్నపూర్ణ స్టూడియో వేదికగా ఈ జంట వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. తాజాగా ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనయుడు నాగచైతన్యశోభితా ధూళిపాళ్ల ప్రేమాయణం గురించి ఆసక్తికరమై విషయాలను వెల్లడించారు అగ్ర నటుడు నాగార్జున. వారి ప్రేమకు తాను వారధిగా వ్యవహరించానని సరదాగా చెప్పుకొచ్చారు. శోభితా అద్భుతమైన నటి అని, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు అంటే ఎంతో గౌరవమని కాబోయే కోడలిని మెచ్చుకున్నారు నాగార్జున. ఆయన మాట్లాడుతూ ‘శోభితా అద్భుతమైన నటి. ఓ సినిమాలో ఆమె యాక్టింగ్ బాగా నచ్చింది. దాంతో వెంటనే ఫోన్ చేసి అభినందించా. ఆ తర్వాత తను హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఇంటికి రమ్మని ఆహ్వానించాను. మా ఇద్దరి మధ్య సినిమాలతో పాటు జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి. ఆ సమయంలో చైతన్య అక్కడకు వచ్చాడు. అప్పుడే వారిద్దరికి తొలి పరిచయం ఏర్పడింది. ఓరకంగా నావల్లే వాళ్లిద్దరూ కలిసారనుకుంటున్నా (నవ్వుతూ)’ అన్నారు నాగార్జున. ఇదిలా వుండగా పెళ్లి కోసం అక్కినేని ఫ్యామిలీ ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని సమాచారం.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com